# M.A.L.D. Govt. Degree & pg College,

Gadwal – 509125,

**Jogulamba Gadwal Dist., Telangana State**

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

MY VILLAGE : Doudharpally MANDAL : Gadwal DISTRICT : Jogulamba Gadwal

## STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | T. Sangeetha | 20033024445588 | B.Sc (B.Z.C) T/M 3rd |
| 2. | T. Anusha | 20033024405073 | B.com (computers Applications) E/M |
| 3. | K. Radhika | 20033024129621 | B.A (HEP) T/M |

SUPERVISOR : G. Lalitha

Sri. J. Bikya Naik :

(College Coordinator)

Sri. M H Nagabhushanam

( Dist Coordinator)

PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

Principal
Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

# మన ఊరు మన చరిత్ర

## పొదుర్ పల్లి గ్రామ చరిత్ర

### 1. భౌగోళిక నైసర్గిక స్వరూపం

**i) గ్రామం పేరు:**

పొదుర్ పల్లి అనే గ్రామం పేరు, గ్రామంలో ఉన్న పోల్ సేవ్ దుర్గ పేరు మీద పొదుర్ పల్లి అనే పేరు వచ్చింది. కాలక్రమంలో పొదుర్ పల్లి గ్రామం అని పూర్తిగా పిలవడం జరిగింది.

**ii) జలవనరులు:**

గ్రామం చివరగా పొటేస్ దుర్గ దగ్గరలో సంగాల చెరువు ఉన్నది. అందులో చేపలు, కప్పలు, ఎండ్రకాయలు వంటి జీవులు నివసిస్తున్నాయి. చెరువు పక్కన ఉన్న ఇసుకను ప్రజలు ఇంటి నిర్మాణానికి ఉపయోగిస్తున్నారు. చెరువు నీటిని ఉపయోగించుకొని ప్రజలు పంటలు పండిస్తున్నారు. గ్రామం మధ్యలో రెండు బావులు ఉన్నాయి. అందులో ఒక బావిలో మురుగు నీళ్లు ఉన్నాయి. మరో బావిలో మంచి నీళ్లు ఉన్నాయి. వాటిని ప్రజలు తాగడానికి ఉపయోగిస్తున్నారు. నిత్య అవసరాలకు కూడా ఉపయోగించుకుంటున్నారు. పూర్వం గ్రామం చివరగా మూడు బోరులు ఉన్నాయి. వాటిని ఎండాకాలంలో ఉపయోగించుకొనే వాళ్ళు. పూర్వం గ్రామంలో చివరగా మూడు బోరులను పంటలకు ప్రజలు నీటిని ఉపయోగించుకొనే వాళ్ళు.

iii) వనరులు

ఊరి చివరగా ఊర్లకు వెళ్ళు మార్గంలో గుట్టలు ఉన్నాయి. వ్యవసాయ భూములైనా నల్లరేగడులు, ఉప్పుపొలాలు, ఎర్రగడ్డలు ఉన్నాయి. ఈ పొలాలలో పత్తి కందులు, బంతిపూలు, శనగలు, మోసంబి చెట్లను మరియు మిరప వంటి పంటలు పండిస్తారు. విడి విడిగా భూములను పండిస్తారు. పురాతన కాలంలో రాళ్ళచే నిర్మించిన పట్టె ఇళ్ళు మరియు జమ్ముతో కప్పిన గుడిసెలు ఉండేవి. పెంకుటిళ్ళు కొన్ని ఉండేవి.

## 2. చారిత్రక అంశాలు

i) గ్రామం ఎప్పుడు ఏర్పడింది? అప్పుడున్న పేరు ఊరు పేరు?

1808 వ సంవత్సరంలో గ్రామం ఏర్పడింది. పూర్వంలో దుదర్ పల్లి అనే పేరు ఉండేది. కాలానుగుణంగా దూదర్ పల్లి అనే పిలవడం జరిగింది.

ii) ఆ ఊరికి ఆ పేరు రావడానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయా?

గ్రామం చివరగా 'గుట్టమీద ఉన్న 'గుట్టమీద ఉన్న దర్గ పేరు మీద దూదేర్‌పల్లి పేరు రావడం జరిగింది.

iii) ఊర్లో ఉన్న ఆలయాలు - వాటి ప్రాచీనత?

గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాలు రెండు ఉన్నాయి. శివాలయం ఒక గుడి ఉన్నది. గ్రామ దేవతల గుడులు ఐదు ఉన్నాయి. గ్రామ దేవతలకు ఐదు సంవత్సరాలకు ఒక సారి ఊరదేవర్లు ఘనంగా జరుపుతారు. గ్రామం మొదలుమొట్ట దారిలో ఆంజనేయస్వామి రాతిలో జన్మించాడు. ఆ ఆలయానికి శని వారం రోజున ప్రత్యేక పూజలు జరుగుతాయి. మసీదులు రెండు ఉన్నాయి. ఒక దర్గ ఉన్నది. దర్గ దగ్గర సంవత్సరానికి ఒక సారి జాతర జరుగుతుంది. చుట్టు ప్రక్కన ఉన్న ప్రాంతాల ప్రజలు అక్కడికి వస్తారు.

చాకలి, కాంసాళ్ళు, కుమ్మరి వంటి కుల వృత్తులు మొదల
వి ఉన్నాయి. అన్ని కులాలు వాళ్ళు కులబేధం లేకుం
డా కలిసి మెలిసి జీవిస్తున్నారు. పండుగలు వచ్చిన
ప్పుడు ఎవ్వరి వారు సంతోషంగా జరుపుకుంటారు.

iv) పాడిపశువులు

గ్రామంలో చాలా పాడిపశువులు ఉన్ని పేడ, బూడిద
పెరిగడ్డి, పెంట్లు కళాబరాలు కూడా వాస్తారు.
అలాగే కుళ్ళిపోయిన, కూరగాయలు, పండ్లతొక్కలు
కూడా వాస్తారు. వాటిని పూర్తిగా కుళ్ళిన తరువాత
పంట మొక్కలు పెరిగే స్థలంలో చల్లుతారు.

v) ఈ గ్రామ ప్రజల జీవన విధానం ఎట్లా ఉండేది?

ఈ గ్రామంలో ప్రజలు వ్యవసాయ పనులు చేసు
కుంటూ కొందరు. మరికొందరు వ్యాపారాలు చేస్తూ
మరికొందరు రాళ్ళతో ఇల్లు కట్టడానికి వెళ్ళి కూలీ
పనులు చేస్తారు. అలాగే మరికొందరు బట్టలు
ఉతుకుతూ, మరికొందరు వివిధ వ్యాపారాలు చే
స్తూ, మరికొందరు. బట్టలు అమ్ముతూ, కుండలు
చేస్తూ, మరికొందరు. బండిచక్రాలను చేస్తూ తమ
జీవనాన్ని కొనసాగిస్తున్నారు. మరికొందరు బట్టలు
నేయడం, కుట్టడం, మరికొందరు పశువులను పెంచు
తూ వాటిని మేయడానికి తీసుకవెళ్తూ మనివులు
మనుగడ సాగిస్తున్నారు.

vi) సామాజిక వర్గాల సహజీవనం ఎలా ఉండేది?

అన్ని వర్గాల వారు గ్రామంలో అందరు కలిసిమెలి
సి జీవిస్తున్నారు. ఈ గ్రామంలో ముస్లింస, తెలుగు

## 3. ఆర్థిక అంశాలు

### i) పంటలు

మా గ్రామంలో ప్రధానంగా పండించే పంటలు మిరప, పత్తి, వరి వంటి పంటలు ప్రధానంగా పండిస్తారు. పండించిన పంటను గ్రామ సమయంలో గర్భాల పద్ధతిలోని వ్యవసాయ మార్కెట్లో 2 3 గిట్టుబాటు ఎక్కువధరకు పంటను అమ్మేవారు. లేదా ఇతర పట్టణాలకు పండించిన పంటను తీసుకొని సరియైన ధరకు అమ్మేవారు.

### ii) వృత్తులు:

మా గ్రామంలో చాలా రకాల వృత్తులవారు ఉన్నారు. కొంత మంది పూర్వం ఆ వృత్తులను ఇప్పటికి కొనసాగిస్తున్నారు. మా గ్రామంలో ఉన్న వృత్తులవారు చాకలి, వడ్రంగి, కుమ్మరి, ముదిరాజ్ వంటి వృత్తుల ఉన్నారు. చాకలి వారు బట్టలు ఉతకడం వడ్రంగి వాళ్ళు చెక్కలను ఉపయోగించి బండి చక్రాలు తయారుచేయడం కుమ్మర్లు కుండలు చేయుచున్నారు. ముదిరాజ్‌లు వారు వ్యాపారం చేసేవారు. ఇలా వారు వృత్తులను కొనసాగిస్తున్నారు. వృత్తులు ఇప్పటికి మా గ్రామంలో కొనసాగుతున్నాయి.

### iii) విద్యుత్ లేని కాలంలో వ్యవసాయం ఎలా చేసేవారు.

విద్యుత్ లేని కాలంలో వ్యవసాయంని మా గ్రామంలో చెరువులు, బావులు పిల్లకాలువలు, ద్వారా వ్యవసాయానికి నీటిని ఉపయోగించేవారు. ఇంకను వర్షాకాలంలో కురిసే వర్షాల ద్వారా పంటలు పండించేవారు. ఇలా వర్షాకాలంలో కురిసే వర్షాల ద్వారా బావులు, పిల్లకాలువలను నింపు కాని విద్యుత్ సమయంలో మోటా అనే పద్ధతి ద్వారా వ్యవసాయాన్ని చేసేవారు. ఇలా విద్యుత్ సౌకర్యం లేని కాలంలో వ్యవసాయం చేసేవారు.

### iv) పొడి పంటలు:

పొడి పంటలు అనగా వరి, పంటలు మొక్కజొన్న, జొన్న, సజ్జలు వంటి పంటలను పొడిపంటలు అంటారు. వరి పండటం వలన పశువులకు బలమునకు ధాన్యం తయారుచేసుకొనగలరు. ఇల మొక్కజొన్న, జొన్న

పశువులు పెంచడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. పండించిన పంటలను ఐదు రకాలుగా పంటలను పండించేవారు. ఇలా గ్రామ ప్రజలు కావలసిన ధాన్యం మరియు మిగిలినటువంటి వ్యాపారం కోసం ఉపయోగపడుతుంది.

**గొర్రెలు:** గొర్రెలు ఎక్కువగా కుర్మవాలు పెంపకం చేస్తారు. గొర్రెలు పెంచడం వల్ల పెంచినవారికి ఒక వ్యాపారం కూడా ఉపయోగపడుతుంది. గొర్రెలను 10 మంది కలిసి ఒకేల పెంచడం జరుగుతుంది.

**బర్రెలు, ఆవులు :-**

మా గ్రామంలో బర్రెలు, ఆవులు పెంపకం చాలా అధిక సంఖ్యలో పెంచడం జరుగుతుంది. 10 మంది బర్రెలు పెంచడం జరుగుతుంది. బర్రెలు, ఆవులు పెంచడం వల్ల పాలు ఉత్పత్తి అవుతుంది. బర్రెలు, ఆవులు ఉండడం వల్ల ఎరువు తయారు అవుతుంది. ఆ ఎరువును పంటలకు ఉపయోగించేవారు.

**కోళ్ళ పెంపకం :-**

మా గ్రామంలో కోళ్ళ పెంపకం బాగా ఉంటుంది. కోళ్ళ పెంచడం వల్ల కోళ్ళద్వారా గుడ్లు, పిల్లలను వృద్ధి చేస్తుంది. పెంచిన కోళ్ళను గుడ్లను పిల్లలను వ్యాపారం చేసుకునేవారు. 4 వారంలో కోళ్ళ పెంపకం జరుగుతుంది. పెంచిన కోళ్ళను వ్యాపారం కోసం ఉపయోగించేవారు లాభాలు కూడా వస్తుంది. కోళ్ళ ఎరువును పొలాలలో పంటలకు ఉపయోగించేవారు.

**పౌల్ట్రీ ఫారాలు :-**

మా గ్రామంలో పౌల్ట్రీ ఫారాలు ఉన్నాయి. పౌల్ట్రీ ఫారాలు ఉండడం వల్ల కోళ్ళపై వ్యాపారం చేసేవారికి మేలు చేస్తుంది. పౌల్ట్రీ ఫారాలు ఇప్పుడు చాలా ఎక్కువ సంఖ్యలో మా గ్రామంలో ఉన్నాయి.

**తోటలు వ్యాపారాలు గ్రామంలో లభించే విధానాలు**

మా గ్రామంలో తోటలు కూడా ఉన్నాయి. మామిడి, నిమ్మవంటి తోటలు ఉన్నాయి. తోటల ద్వారా పండ్లను అధిక వ్యాపారం కొనసాగిస్తున్నారు. గ్రామంలో చిరువాటి వ్యాపారం ఉన్నాయి. మామిడి, నిమ్మకాయ తోటలు ఎకరాల భూమిని తోటలను పండించేవారు. పల్లెల్లో దుకాణాలు ద్వారా కూడా వ్యాపారం కొనసాగుతుంది.

గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు ఉత్సవాలు ఇంకా ఏమైనా ?

## దౌలత్ షేర్ దర్గ ఉత్సవాలు :-

మా గ్రామంలో దౌలత్ షేర్ దర్గ ఉత్సవాలు 3 రోజులు జరుపుకుంటారు. ఈ ఉత్సవాలలో కులమతాలకు తేడం లేకుండా ప్రతి ఒక్కరు జరుపుకుంటారు. ఈ ఉర్సులో అన్ని మతాలవారు భక్తి ప్రపత్తులతో పాల్గొంటారు. దౌలత్ షేర్ దర్గ ఉర్సు ప్రముఖులైన దౌలత్ షేర్ దర్గ దౌలత్ షేర మహ్మద్ షా అనే మహనీయుడు ఔరంగజేబు ఆస్థానంలోని ప్రముఖ వ్యవసాయుడు. క్రీ.శ. 17వ శతాబ్దంలో కర్నూలు, కడప నవాబులను ఓడించడానికి బయలుదేరిన ఔరంగ జేబు తుంగభద్రానది. ఆ తీరంలో విడిది చేశారు. అప్పుడు మొదటి సాయినాథ్ చక్రవర్తి దర్శనానికి వెళ్ళి కానుకలు సమర్పిస్తుంది. అప్పుడు అలసి పడుకున్న దౌలత్-షేర్-గారిపై సాయినాథ్ దృష్టి పడింది. దౌలత్ షేర్ గారి మహిమలు తెలియని సాయినాథ్. అలసి భక్తునిగా మారినారు. హాదర్‌పల్లి దగ్గర కొంత భూమిని ఇనాముగా ఇచ్చి హారిని ఇక్కడ ఉండే పామును వాడి నారు దౌలత్ షేర్ మహా రాజు పాదుకలు సంపాదించి అనాటి నుండి ఉర్సును నిర్వహిస్తున్నారు. ఆయన మహామహులు ప్రజలు అనేక విధా లుగా చెబుతారు. రాత్రివేళ ఆయన సిరహ రూపంలో గద్వాల పట్టణం చుట్టూ తిరిగి వరిటి కాపలగా ఇప్పుడు సజ్జాదేషా దౌలత్ షేర్ రహమతుల్లా ఆలాల దర్గ హాదర్ పల్లి గ్రామంలో ఉంది. ఇక్కడ కాస్తున్నాని. జాన్ మాసంలో ఉర్సు జరుగుతుంది. ఈ ఉర్సులో అన్ని మతాలవారు భక్తి ప్రపత్తులతో పాల్గొంటారు. సాయినాథ్ ఇచ్చిన ఇనాము ఇప్పటికి ఉన్నది. ఇది గద్వాల పట్టణంలో మొదటి దర్గ దీనికి ముజావాలు నిర్వాహకులుగా ఉన్నారు. ఈ ఉర్సులో చుట్టు పక్కల ఉన్న గ్రామ ప్రజలు కూడా పాల్గొనా రు. ఇలా మా గ్రామంలో సజ్జాదేషా దౌలత్ షేర్ రహమతుల్లా అలై గారి వల్ల ఎంతో ఘనంగా ఉర్సు ఉత్సవం జరుపు తారు.

గ్రామంలో గ్రామ చరిత్ర తెలిసిన వయోవృద్ధులు . రాజకీయ . నాయకుల ఇంటర్వ్యూలు.

గ్రామంలో గ్రామ చరిత్ర తెలిసిన వయోవృద్ధులు ఉన్నారు. రాజకీయ నాయకులు ఉన్నారు. మా గ్రామంలో మొదటి గ్రామ పంచాయతీగా తెలుగు నాగరాజుగారు 1995 నుంచి 2010 వరకు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఉండేవారు. 2010 నుంచి ముండి మహమూద్ గారు 2020 వరకు గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. ప్రత్యేక తెలంగాణ రావడంలో ప్రస్తుతం మొదటి కౌన్సిలర్‌గా తెలుగు శిష్టు ప్రియ పాల్ గారు గ్రామ రాజకీయ నాయకుడిగా ఉన్నారు.

## గ్రామీణ పారిశుద్ధ్య వ్యవస్థ అప్పుడు, ఇప్పుడు?

మా గ్రామంలో. పారిశుద్ధ్య వ్యవస్థ అప్పుడు అంతగా సుభ్రత పాటించే వారు కాదు. సుభ్రత విషయంలో అంత జాగ్రత్త వహించే వారు. మరియు ఎక్కడ చెత్త అక్కడ, కాల్వలు సరిగా ఉండేవి కాదు. కాని తెలంగాణ వచ్చిన తరువాత గ్రామీణ పారిశుద్ధ్య వ్యవస్థ చాలా అభివృద్ధి జరిగింది సుభ్రత విషయంలో గ్రామ ప్రజలు చక్కటి నియమాలు పాటించేవారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టలో వేసి చెత్తబండి చెత్తను తీసుకపోతుంది. తీసుకెళ్ళిన చెత్తను డంపింగ్ యార్డ్ లో వేస్తారు. కాల్వను సుభ్రంగా ఉంచేవారు. మరియు సీసీ రోడ్ వంటి రోడ్లను అభివృద్ధి చెందుతుంది. ఇలా పారిశుద్ధ్య వ్యవస్థ గ్రామంలో సుభ్రత విషయంలో చాలా మార్పులు వచ్చాయి. గ్రామం అభివృద్ధి చెందుతుంది. మా గ్రామం మున్సిపల్ చెత్త బండి వచ్చి చెత్తను తీసుకొని వెళ్ళిపోతుంది. మరియు కాల్వ పనులు. సుభ్రంగా ఉంచుతారు.

## పాఠశాలకు విద్యుత్ సౌకర్యం:-

మా గ్రామంలో పాఠశాలకు విద్యుత్ సౌకర్యం ప్రత్యేక తెలంగాణగా మారిన తరువాత విద్యుత్ సౌకర్యం వచ్చింది. పాఠశాలకు విద్యుత్ సౌకర్యం వచ్చిన తొలినాళ్ళలో కేవలం లైట్లు ఫ్యాన్లు ఉన్నాయి. ప్రస్తుతం పాఠశాలను బాగా అభివృద్ధి చెందింది. పాఠశాలలో 3వ 300 వందల మంది విద్యార్థులు ఉన్నారు. మరియు 10 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. గ్రామంలో విద్యుత్ సౌకర్యం ద్వారా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుపుతున్నారు. మా గ్రామంలో పాఠశాలకు విద్యుత్ సౌకర్యం వచ్చిన తొలినాళ్ళలో కలిగిన పరిణామాలు, ప్రస్తుత స్థితి గతులు చాలా మార్పులు వచ్చాయి.

## జీవన గతులు:-

మా గ్రామంలో ఒకప్పటి జీవన విధానం వ్యవసాయం మీద ఆధారపడి ఉండేది. ప్రజలు వ్యవసాయం చేస్తూ జీవనం చేసేవారు. ఇప్పటి స్థితిగతులు చాలా మంది విద్యావంతులున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. కొంత మంది వ్యవసాయాన్ని అవసరమైన యంత్రాల ద్వారా వ్యవసాయానికి ఎక్కువ శ్రమపడకుండా చేస్తున్నారు. అప్పుడు వ్యవసాయ పనులు అన్ని ప్రజలు చేసేవారు ఎలాంటి యంత్రాలు లేకుండా ఇప్పుడు కాలంలో చాలా రకాలైనా వ్యాపారాలు నడుస్తున్నాయి.

## xii) వృత్తుల మధ్య సమన్వయం:-

వివిధ వృత్తుల మధ్య చాలా మంచి సమన్వయం ఉంది. ఎలాంటి గొడవలు వాదనలు ఉండేవి కావు. వివిధ వృత్తుల మధ్య మంచి అభిప్రాయాలు ఉన్నాయి. ఒకరికి ఒకరం సహాయంగ పనిచేస్తూ సమన్వయంగా ఉండేవారు.

## సామాజిక అంశాలు :-

### కులాల మతాల మధ్య ఉండే అనుబంధాలు

మా గ్రామంలో చాకలి, కుమ్మరి, రెడ్లు, ముదిరాజులు, ముస్లింలు వంటి వారి మంది. మా గ్రామంలో ఉన్నారు. కులాల మధ్య ఏలువంటి భేదభావాలు లేకుండా వరసలు కలుపుకు పలకరించు కుంటారు. ఏలువంటి ఆపద వచ్చిన ఆదుకోవడం వంటి మరియు శుభకార్యం జరిగిన అందరు కలిసి చూసుకొనేవారు. కులాల మధ్య స్వార్థం లేకుండా అందరూ కలిసి జీవనం కొనసాగించేవారు ఏ పండుగలు వచ్చిన అందరు ఆప్యాయంగా కలిసి చేసుకునేవారు. గ్రామంలో ప్రజలు వారు ఎక్కువగా వరుసలు కలుపుకూ అనుబంధాలు పెంచుకుంటారు. ఏ కష్టం వచ్చిన అందరు ఒకే మాటలో ఉండేవారు. ఇలా గ్రామంలో అన్ని కులాలు మధ్య మతాల్లో ఏ భేదం లేదా లేకుండా అందరూ కలిసి ఒకం ఊరిలో పలకరింపులు అనుబంధాలతో ఉండేవారు.

### సామాజిక వర్గాల మధ్య పలకరింపులు :

మా గ్రామంలో వివిధ సామాజిక వర్గాల మధ్య పలకరింపులు ఆప్యాత, అనుబంధాలు ఉన్నాయి. హిందు, ముస్లిం, క్రిస్టియన్ అనే మూడు మతాల ఉన్న వారి మధ్య పలకరింపులు మామ బావా, పిన్ని, అన్నయ్య, చెల్లి, అక్క, అత్త వంటి బంధాల ద్వారా పలకరింపులు చాలా బాగా ఉంటాయి. వారి పండుగల సమయంలో వేరే మతాల వారికి వారు చేసిన పిండి వంటలు పంచిపెడుతారు. వివిధ సమాజిక వర్గాల మధ్య అనుబంధం ఉన్నాయి. అన్ని మతాల వారి పండుగలు సంప్రదాయాలు కొట్లు బొట్లు జరుగుతున్నాయి.

## 5. సాంస్కృతిక అంశాలు

### i) గ్రామానికి సంబంధించిన ఆట పాటలు, జాతరలు ధార్మిక వాతావరణం:

ఈ గ్రామంలో గోలీలు మరియు చెడ్డుగుడుగుడు, కోతి కొమ్మిల్లు, జిల్లంగోడి, కబడ్డీ, ఖో-ఖో వంటి ఆటలు ఆడేవారు. వ్యవసాయ పనులు చేస్తూ వ్యవసాయ పాటలు పాడేవారు. భజనలు చేస్తూ గుడిలో భజన పాటలు పాడేవారు. ఐదు సంవత్సరాలకు ఒక సారి చిన్నజాతర పెద్ద జాతర జరుగుతుంది. సంవత్సరానికి ఒక సారి రెండు జాతరలు జరుగుతాయి. పచ్చని పొలాలలో మరియు పచ్చని వృక్షాలలో, స్వచ్ఛమైనా గాలిలో, శబ్దకాలుష్యం లేకుండా, కులమత బాధలు లేకుండా అందరు కలిసి ఒప్పుగా ఉండేవారు.

### ii) గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు:

ఈ గ్రామంలో ప్రత్యేకంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి గ్రామదేవతల సహోద్గర జాతర జరుగుతుంది. ఊరిమేలు కోసం గ్రామ పెద్దలు ఐదు సంవత్సరాలకు ఒకసారి గ్రామదేవతలను పూజించి జాతర జరిపిస్తారు. ఈ జాతర చాలా ఘనంగా ప్రజలు జరుపుకుంటారు.

iii) అక్షరాస్యత - నిరుద్యోగం

ఎక్కువగా ఈ గ్రామంలో రాళ్ళు బరువు ఎక్కువగా చెప్పేవారు. పెద్దవాళ్ళ మోసేవారు. ఒకపాఠశాల ఉండేది. చిన్నపిల్లలు పాఠశాలకు తక్కువ సంఖ్యలో వెళ్ళేవారు. నిరుద్యోగులు తక్కువగా ఉండేవారు. వ్యవసాయ పనులు ఎక్కువగా చేసుకొనేవారు. చదువు తక్కువగా చదువుకొనేవారు.

## 6. తెలంగాణలో ఉద్యమం - పునర్నిర్మాణం

i) తెలంగాణా రాష్ట్ర ఉద్యమ ప్రభావం మీ ఊరుపై ఉందా?

తెలంగాణా రాష్ట్ర ఉద్యమ ప్రభావం మా ఊరు పైనా ఉంది.

ii) ఉంటే అది ఏ రకంగా?

విద్యాపరంగా ఉన్నది. మరియు నీటి పరంగా, రోడ్ల పరంగా, సుభ్రత పరంగా కూడా ఉన్నది. ప్రజల జీవన పరంగా కూడా ఉన్నది.

iii) తెలంగాణా వచ్చిన తరువాత మీ ఊర్లో స్పష్టంగా కనిపిస్తున్న మార్పులు:

తెలంగాణా అనేది 2014 జూన్ 2 న వచ్చింది. తెలంగాణా వచ్చిన తరువాత మా ఊరిలో కొత్త ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం అందిస్తున్నారు. పుస్తకాలు ఉచితంగా ఇస్తున్నారు. పరిశుభ్రంగా పరిసరాలను ఉంచుతున్నారు. పచ్చని చెట్లను నాటుతున్నారు. క్రీడల పట్ల పిల్లలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ఉన్నత మైనా విద్యను పూర్తిచేయడానికి ఒకటో 10 వ తరగతి వరకు విద్యను బోధిస్తున్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యలో అనేక మార్పులు వచ్చాయి ప్రభుత్వ పాఠశాలలోనూ ఇంగ్లీష్, తెలుగు రెండు మాధ్యమాలు ఏర్పాటు చేసారు. నీటి పరంగా మిషన్ భగీరథ తాగునీటి కోసం ఇంటి ఇంటికి నల్లాలు వచ్చాయి. ఇంకుడు గుంతలు తవ్వించారు. రోడ్లు వేసారు. వీధి వీధికి వేసారు. రోడ్ల ప్రక్కన చెట్లను నాటారు. విద్యుత్ స్తంభాలు వీధి వీధికి వేసారు. ప్రతిరోజు రోడ్లను ఊడుస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. వైద్యసదుపాయం కల్పించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారు. ఈ గ్రామం క్షేత్రం చివర రైచూర్ వెళ్ళడానికి రైల్వేపట్టాలను మార్గంగా వేసారు. ఈ పట్టాలను గద్వాల నుండి హైదరాబాద్, రైచూరకు వెళ్ళేందుకు వేసారు. అలాగే గ్రామం మధ్యలో పార్కును ఏర్పాటు చేసారు. ఈ పార్కులో చిన్న పిల్లలు ప్రతిరోజు ఆడుకుంటారు. ఈ విధంగా తెలంగాణా వచ్చిన తరువాత మా ఊర్లో ఈ లాంటి కొన్ని మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.